నూతన మున్సిపల్ కార్యాలయాన్ని కలెక్టర్‌తో కలిసి ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

మున్సిపల్ నూతన కార్యాలయం ప్రారంభం

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 28 : హుస్నాబాద్ పట్టణంలో రూ. ఐదు కోట్లతో నిర్మించిన నూతన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రారంభించారు. హుస్నాబాద్ ప్రభుత్వ దవాఖానను 50 నుంచి వంద పడకలకు మార్చుకున్నామని, త్వరలోనే 250 పడకల దవాఖానగా మార్చేందుకు కృషిచేయనున్నట్లు మంత్రి తెలిపారు. నూతన మున్సిపల్‌కార్యాలయానికి మాజీఎమ్మెల్యే బొప్ప రాజులక్ష్మీకాంతారావు పేరును పెట్టేందుకు అందరి మద్దతును ఇవ్వాల్సిందిగా ఆయన కోరారు. కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ హుస్నాబాద్‌ను క్లీన్‌గా ఉంచేందుకు ప్రయత్నించాలని సూచించారు. హుస్నాబాద్ మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న మాట్లాడుతూ హుస్నాబాద్‌ను పలు రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాజలింగం గౌడ్, ఆర్డీవో రామూర్తి, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్‌విండోచైర్మన్ బొలిశెట్టి శివయ్య, వివిధశాఖల అధికారులు, కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మహాత్మాజ్యోతిబాపూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

ఇన్నోవేషన్‌తో కూడిన ప్రయోగాలు చేయాలి

సిద్దిపేట, నవంబర్ 28 : నేడు ప్రపంచం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థుల ఆలోచన విధానం ఇన్నోవేషన్ కూడి భవిష్యత్ భద్రత కోసం విద్యార్థులు పరిశోధనలు చేసేలా వారిని సన్నద్ధం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం సిద్దిపేట పట్టణంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో 52వ, జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని కలెక్టర్ మను చౌదరి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, డీవో శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానాన్ని మరింతగా పెంచే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వ ఉద్యోగంపై అవగాహన సదస్సు

తొగుట, నవంబర్ 28 : తొగుట మండలం రాంపూర్ జూనియర్ ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అజాద్ డిఫెన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో 10వ తరగతి పాస్‌తో ప్రభుత్వ ఉద్యోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్మీ జవానీల చంద్రం మాట్లాడు తూ రక్షణ దళాల్లో చేరుటకు గజ్వేల్ పట్టణంలో ఆజాద్ డిఫెన్స్ అకాడమీ నెలకొల్పామని ఆయన తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, లెక్చరర్స్‌తోపాటు కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం

నర్సరీలో మొక్కల పెంపకాన్ని చేపట్టాలి

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 28 : గ్రామాల్లోని హరిత నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని చేపట్టాలని మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్ కోరారు. గురువారం ధూళిమిట్ట మండల కేంద్రంతో పాటు మండలంలోని తోర్నాల, బెక్కల్ గ్రామాల్లోని నర్సరీలను ఎంపీడీవో సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీల్లో బ్యాగులను ఫిల్లింగ్ చేసి విత్తనాలు రాబోయే వనమహోత్సవానికి మొక్కలను సిద్ధం చేయాలన్నారు. అనంతరం తోర్నాలలోని ఆయిల్‌పామ్ పంటను ఎంపీడీవో పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు సిద్ధేశ్వర్, మహేందర్, శ్రీనివాస్, టీఏలు దేవేందర్, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలకు 'జ్వరపీడితుల' తాకిడి

మద్దూరు పీహెచ్‌సీలో వైద్యం కోసం వచ్చిన రోగులు

లద్నూర్ పీహెచ్‌సీలో వైద్యం కోసం వచ్చిన రోగులు

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 28 : వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల గ్రామాల్లో జ్వరాలు పెరిగిపోతున్నాయి. నిత్యం ఎంతోమంది జ్వరంతో బాధపడుతూ దవాఖానలను ఆశ్రయిస్తున్నారు. వారం రోజులుగా జ్వర పీడితుల తాకిడితో మద్దూరు, లద్నూర్ పీహెచ్‌సీలు కిటకిటలాడుతున్నాయి. ప్రతి రోజు పదుల సంఖ్యలో జ్వర పీడితులు వస్తున్నట్లు పీహెచ్‌సీ వర్గాలు తెలిపాయి. దీర్ఘకాలికంగా జలుబు, దగ్గు, జ్వరంతోబాధపడే వారు విధిగా మాస్కులు ధరించాలని, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని లద్నూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుధీర్‌రాజ్ తెలిపారు.

వర్గీకరణ తర్వాతే నియామకాలు చేపట్టాలి

సిద్దిపేట టౌన్, నవంబర్ 28 : ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ తర్వాతే రేవంత్ సర్కార్ ఉద్యోగ నియామకాలను చేపట్టాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మాదిగల మహాగర్జన కరపత్రాన్ని గురువారం ఆయన ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణతో పాటు పలు డిమాండ్ల సాధనకు జనవరి 19న హైదరాబాద్‌లో మహాగర్జన తలపెట్టామని అందరూ ఏకమై వర్గీకరణకు అనుకూలంగా గళాన్ని వినిపించేందుకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. నేతలు వెంకన్న, మల్లయ్య, కృష్ణ, ప్రశాంత్, సాయిలు, మహేశ్, నర్సింహులు, ఎల్లన్న, రాజు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

మహాగర్జన కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న గుర్రాల శ్రీనివాస్

సీపీఐ నాయకుడికి నేతల నివాళి

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 28 : మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్ గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకుడు సకినాల బాలరాజు గుండెపోటుతో మృతి చెందాడు. గురువారం బాలరాజు మృతదేహంపై సీపీఐ నాయకులు ఎర్రజెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ మాట్లాడుతూ ముంబయి, భీవండి, చేర్యాల ప్రాంతంలో సీపీఐ పార్టీ, చేనేత కార్మిక సంఘం నిర్వహించిన అనేక పోరాటాల్లో బాలరాజు కీలకపాత్ర పోషించినట్లు గుర్తు చేశారు. సీపీఐ జిల్లా సమితి సభ్యుడు ఈరి భూమయ్య, మద్దూరు మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, నాయకులు కుడిక్యాల బాల్‌మోహన్, బింగి పోశ య్య, సంతోశ్, రమేశ్, శ్రీనివాస్, కుమార్ తదితరులు ఉన్నారు.

సీపీఐ నాయకుడు బాలరాజు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలి

సిద్దిపేట, నవంబర్ 28 : సిద్దిపేట పట్టణంలోని నివాసాల్లో ఉత్పత్తి అయిన చెత్తను తడి పొడి హానికరమైన చెత్తగా వేరు చేసి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ఆశిత్ కుమార్ సూచించారు. గురువారం ఉదయం పట్టణంలో పారిశుధ్య కార్మికుల హాజరును పరిశీలించి, వార్డుల్లోకి వెళ్లి చెత్త సేకరణను పరిశీలించారు. అనంతరం జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమాదేవితో కలిసి మహిళా క్యాంటీన్‌ను ప్రారంభించారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

బుద్ధ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్, నవంబర్ 28 : అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని డాక్టర్ అంబేద్కర్ ఫంక్షన్ హాల్ ఆవరణలో బుద్ధ విగ్రహాన్ని ఆవిష్కరించిన సందర్భంగా ఆయ న మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం చేవేళ్ల డిక్లరేషన్ అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద రూ.12 లక్షల సాయాన్ని ప్రతి దళిత కుటుంబానికి అందించాలన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు అటకూరి రాములు, బోల్లారం ఎల్లయ్య, మన్నె కృష్ణ, శ్రీగిరిపల్లి యాదగిరి, సత్యనారాయణ, తుమ్మ శ్రీనివాస్, పొన్నాల కుమార్, మైస రాములు, యాదగిరి, నాగయ్య, బాలయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆశయాలను స్మరించుకోవాలి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ అయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా గురువారం భారత రాజ్యాంగ వారోత్సవాల్లో భాగంగా గజ్వేల్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, దేవీ రవీందర్, మాజీ జడ్పీటీసీలు బొల్లారం ఎల్లయ్య, మల్లేశం, మండలాధ్యక్షుడు బెండే మధు, అంబేద్కర్ సంఘం నాయకులు తుమ్మ శ్రీనివాస్, యాదగిరి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

పరామర్శిస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

పరామర్శ

మిరుదొడ్డి, నవంబర్ 28 : మిరుదొడ్డికి చెందిన నక్క లింగమ్మ ఇటీవల మృతి చెందింది. గురువారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నక్క సాయికుమార్, రోశయ్య, రాము లు, తదితరులు ఉన్నారు.

గొర్రెల మందపై హైనా దాడి

చిన్నకోడూర్ నవంబర్ 28 : గొర్రెల మందపై హైనా దాడి చేసిన సంఘటన చిన్నకోడూరు మండలం మాచాపూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. మాచాపూర్ గ్రామానికి చెందిన బాధితుడు ఆసర్ల కొమురయ్య రోజువారి విధంగానే తనకున్న గొర్రెలను గొర్ల పాకలో ఉంచి వచ్చాడు. ఉదయం గొర్ల పాకకు వచ్చి చూడగా గొర్రెలన్నీ రక్తం మడుగులో పడి మృతి చెంది ఉన్నాయి. హైనా దాడితో గొర్రెలకు తీవ్ర గాయాలు కాగా, 8 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. విషయం తెలుసుకున్న గ్రామ నాయకుడు ఏలేటి రాజిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని బాధిత రైతు కొమురయ్యను పరా మర్శించారు. ప్రభుత్వం బాధితుడు కొమురయ్యను ఆర్థికంగా ఆదుకోవాలని కోరా రు. ఈ కార్యక్రమంలో తేల కుమారస్వామి రైతులు తదితరులు ఉన్నారు.

'మల్లన్న'ను దర్శించుకున్న వేములవాడ ఈవో

చేర్యాల, నవంబర్ 28 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి వినోద్‌రెడ్డి గురువారం దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం కోసం వచ్చిన ఈవో వినోద్‌రెడ్డికి ఆలయవర్గాలు ఘన స్వాగతం పలికాయి. అనంతరం ఈవో ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు సురేందర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీరాజ్యం, ప్రధాన అర్చకుడు మహాదేవుని మల్లికార్జున్, మహాదేవుని చిన్న మల్లికార్జున్ ఉన్నారు.

మల్లన్నను దర్శించుకున్న వేములవాడ ఆలయ ఈవో, సిబ్బంది

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మిరుదొడ్డి, నవంబర్ 28 : విద్యార్థులకు విద్యతో నాణ్యమైన భోజనం అందించాలని మిరుదొడ్డి తహసీల్దార్ హరికిషన్, ఎంపీడీవో గంగుల గణేశ్ రెడ్డి అన్నారు. గురువారం మిరుదొడ్డి టౌన్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కిచెన్ ఇతర ప్రాంతాలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంట గదిలో పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ వీరేశ్, ఎంఈవో ప్రవీన్ బాబు, ఎస్‌వో స్వర్ణలత, డాక్టర్ సమీనా సుల్తానా పాల్గొన్నారు.

భూసేకరణకు రైతులు సహకరించాలి

ఆర్డీవో రామ్మూర్తి

అక్కన్నపేట, నవంబర్ 28 : మండలంలోని రేగొండలో గురువారం గౌరవెల్లి ప్రాజెక్ట్ కుడి కాల్వకు సంబంధించిన భూసేకరణ గ్రామ సభ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఆర్డీవో, భూసేకరణ అధికారి రామ్మూర్తి మాట్లాడుతూ కాల్వనిర్మాణంలో భాగంగా గ్రామంలోని వివిధ రైతుల నుంచి 6.05 ఎకరాల భూమి సేకరణ చేయాల్సి ఉందని, ఇందుకు రైతులు సహకరించాలన్నారు. ఇందు కోసం రైతులకు నష్టపరిహారం చెల్లింపు చేస్తుందన్నారు. సమావేశంలో తహసీల్దార్ అనంతరెడ్డి, ఎంపీడీవో భానోతు జయరాం, భూసేకరణ నాయబ్ తహసీల్దార్ అరవింద్, గిర్దావర్ యాదగిరి, ఇరిగేషన్, రెవెన్యూ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ గ్రామ సభలో మాట్లాడుతున్న ఆర్డీవో రామ్మూర్తి

పుట్టిన రోజే.. కానరాని లోకాలకు

విద్యుత్ షాక్‌తో బాలిక మృతి

చేర్యాల, నవంబర్ 28 : పుట్టిన రోజు అంటే ప్రతి ఒక్కరికీ పండుగ రోజు.. కేక్‌కట్ చేసి అందరికీ పంచాలని ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. కానీ ఇందుకు భిన్నంగా మండలంలోని నాగపురి గ్రామానికి చెందిన ఓ బాలిక పరిస్థితి నెలకొన్నది. గ్రామానికి చెందిన మజ్జిగ నర్సింహులు కుమార్తె కావ్య(16) గురువారం ఇంట్లో ఉన్న నల్లా నుంచి నీటిని పట్టుకునేందుకు మోటర్ ఆన్ చేసే క్రమంలో కరెంట్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. నల్లా వద్ద ఉన్న మోటర్ ఆన్ చేస్తున్న క్రమంలో అక్కడ తేలి ఉన్న వైరును గమనించకపోవడంతో కావ్య విద్యుత్ షాక్‌కు గురైంది. కుటుంబ సభ్యులు హుటాహుటినా చేర్యాల దవాఖానకు తరలించగా, వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కావ్య (ఫైల్)

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

ములుగు, నవంబర్ 28 : సామాజిక బాధ్యతతో రోటరీ పనిచేస్తుందని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు సామల నర్సింహారెడ్డి అన్నారు. గురువారం ములుగులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్య కోసం మరింత త్వరగగా విద్యాలయానికి చేరుకునేందుకు సైకిళ్లు ఎంతో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారి సాయిరెడ్డి, సభ్యులు ఉన్నారు.

పంపిణీ చేస్తున్న అధ్యక్షుడు నర్సింహారెడ్డి

సీపీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలి

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 28 : డిసెంబర్ 1న గజ్వేల్‌లో సీపీఎం జిల్లా మహసభలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు చొప్పరి రవికుమార్ అన్నారు. గురువారం ధూళిమిట్ట మండల కేంద్రంతో పాటు మండలంలోని బెక్కల్, తోర్నాల, జాలపల్లి గ్రామాల్లో హమాలీ కార్మికులతో సమావేశాలు ఏర్పాటు చేసి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు దాసరి ప్రశాంత్, మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు, నాయకులు తాడూరి భరత్, చొప్పరి ప్రసాద్, సత్యనారాయణ, రాజు, మొగిలి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్దూరులో..

సీపీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ మద్దూరు మండల కార్యదర్శి మహ్మద్ షఫీక్ అహ్మద్ కోరారు. గురువారం మద్దూరు మండలంలోని పలు గ్రామాలను సీపీఎం నాయకులు పర్యటించి, బహిరంగ సభకు తరలి రావాలని కోరారు. నాయకులు రాజయ్య, కనకయ్య, కరుణాకర్, నర్సంహులు, సుధాకర్ పాల్గొన్నారు.

అధికారులు సమయపాలన పాటించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పల్వాన్ కుమార్

సిద్దిపేట, నవంబర్ 28: వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమయపాలన పాటించి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పల్వా న్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రాథమిక ఆరో గ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్య అధికారులు సూపర్‌వైజర్లకు ఆరోగ్య కార్యక్రమాల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. దవాఖానల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ రేవతి, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి పల్వాన్ కుమార్

రాష్ట్రస్థాయి కరాటేలో అభిలాష్‌కు వెండిపతకం

వర్గల్, నవంబర్ 28 : బీఆర్ఎస్ హయాంలో తీసుకున్న క్రీడల ప్రాధాన్యతవల్లే రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని వర్గల్ గజ్వేల్ నియోజకవర్గ ప్రైవేట్ విద్యాసంస్థల కార్యవర్గసభ్యులు దేవీదయాకర్ అన్నారు. మంచిర్యాలలో జరిగిన అండర్ 17 కరాటే విభాగంలో నెంటూర్ విశ్వశాంతి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి అభిలాష్‌కు వెండిపతకం రావడంతో ప్ర త్యేకంగా అభినందించారు. మాజీ ఎంపీపీ రంగారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ కొండల్‌గౌడ్, నాయకులు కుమ్మరి యాదగిరి, స్వామిగౌడ్, మురళీగౌడ్, కనుకరాజు గౌడ్ పాల్గొన్నారు.

టోరెంట్ గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్

తేది: 29/11/2024

ప్రకటన

భారత ప్రభుత్వం వారు GO dtd. 28.11.2024 ప్రకారం సిద్దిపేట జిల్లా, సిద్దిపేట డివిజన్‌లోని గజ్వేల్ మరియు నర్సాపూర్ ఆర్ఎఫ్‌లలో 0.2355 హెక్టార్ల అటవీ భూమిని వంటిమామిడి నుండి కొడకండ్ల రోడ్డు వెంబడి వేయబడు సహజ వాయువు స్టీల్ పైప్‌లైన్ కోసం టోరెంట్ గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మొదటి దశ అనుమతి ఇవ్వబడ్డది. వివరాల కోసం అటవీశాఖ వెబ్‌సైట్ http://parivesh.nic.in/ ప్రతిపాదన సంఖ్య SW/201333/2024, dated 06.08.2024 చూడగలరు.

కేజీబీవీ ఉద్యోగులకు సమాన వేతనం ఇవ్వాలి

మిరుదొడ్డి, నవంబర్ 28 : రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం తీర్పు ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలంగాణ ఐక్య వేదిక ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) మిరుదొడ్డి మండలాధ్యక్షుడు బద్దిరాజు, కార్యదర్శి కృష్ణ అన్నారు. గురువారం మిరుదొడ్డి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజ న సమయంలో నిరసన చేపట్టారు. ఉద్యోగులు శ్యామల, కీర్తి, స్రవంతి, భాగ్యమ్మ, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి కస్తూర్బా గాంధీ పాఠశాల ఆవరణలో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

అధిక రేట్లకు విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

రాయపోల్, నవంబర్ 28 : అధిక ధరకు ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాధికారి రాధిక ఫర్టిలైజర్ షాపు యాజమానులకు హెచ్చరించారు. గురువారం మండలంలోని ఎల్కల్, అం కిరెడ్డిపల్లి గ్రామాల్లో డీలర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డీలర్స్ అందరరూ షాపులో కచ్చితంగా స్టాక్ బోర్డు, ధరల పట్టికలను ఏర్పాటు చేయాలని అదేశించారు. రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిప్పుడు బిల్ రసీదులు తప్పకుండా ఇవ్వాలని పేర్కొన్నారు. ఎక్కడైనా అధిక ధరలకు అమ్మితే ఫర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల వ్యవసాధికారి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న అధికారి రాధిక

దొంగతనం కేసులో ఆరు నెలల జైలు

గజ్వేల్, నవంబర్ 28: మూడు నెలల కింద గజ్వేల్‌లో మోటర్ సైకిల్ దొంగతనం చేసిన కేసులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్‌లోని సూర్యనగర్‌కు చెందిన శంకర్ సింగ్‌కు ఆరు నెలల జైలు శిక్షను గురువారం మెజిస్ట్రేట్ ప్రియాంక విధించినట్లు సీఐ సైదా తెలిపారు. దొంగతనం కేసులో నిందితుడిని కోర్టులో హాజరుపరుచగా, కేసు విచారణ అనంతరం నేరస్తుడికి ఆరు నెలల జైలు శిక్షను విధించారన్నారు. నేరస్తుడికి శిక్ష పడడానికి కీలక పాత్ర వహించిన పోలీసులను సీపీ అనురాధ అభినందించారు.

గుడిలో దొంగతనం కేసులో .. మండల పరిధిలోని సింగాటం గ్రామ ఎల్లమ్మ గుడిలో దొంగతనం చేసిన కేసులో ఇద్దరు నేరస్తులకు రెండేండ్ల కఠిన కారాగార శిక్షను గురువారం మెజిస్ట్రేట్ ప్రియాంక విధించినట్లు సీఐ సైదా తెలిపారు. కోహెడ మండలం బస్వాపూర్‌కు చెందిన బోదాసు యాదగిరి, ధూళిమిట్ట మండల కేంద్రానికి చెందిన అల్లెపు శేఖర్ ఆరు నెలల కింద సింగాటంలోని ఎల్లమ్మ దేవాలయంలో మూడు గ్రాముల అమ్మవారి ముక్కుపుడకను దొంగిలించారు. నేరస్తులను పట్టుకొని కోర్టులో హాజరుపరుచగా రెండేండ్ల జైలు శిక్ష విధించినట్లు సీఐ సైదా తెలిపారు.

దేవాదాయశాఖ కార్యాలయం ఆరా

చేర్యాల, నవంబర్ 28 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఆలయానికి సంబంధించిన పలు అడిట్ ఫైల్స్ మాయమైన విషయమై రాష్ట్ర దేవాదాయశాఖ కార్యాలయం ఆరా తీసింది. ఎంత మంది ఉద్యోగులకు నోటీసులు జారీ చేశారు. ఆలయం నుంచి సమగ్రమైన నివేదిక అందజేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

చేర్యాలలో కేసీఆర్ మూవీ ప్రదర్శన

బీఆర్ఎస్ నాయకులతో సినిమాను వీక్షించిన ఎమ్మెల్యే పల్లా

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా

చేర్యాల, నవంబర్ 28 : పట్టణంలోని వీరభద్ర మూవీ మ్యాక్స్‌లో గురువారం కేసీఆర్ సినిమాను ప్రదర్శించారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కేసీఆర్ అభిమానులు సినిమా థియేటర్‌కు భారీగా తరలి వచ్చారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పార్టీ నాయకులు, అభిమానులతో కలిసి కేసీఆర్ సినిమాను ఉత్సాహంగా తిలకించారు. జబర్దస్త్ యాక్టర్ రాకింగ్ రాకేశ్ నిర్మించిన కేసీఆర్ సినిమాకు నాలుగు మండలాలు, చేర్యాల టౌన్‌కు చెందిన ప్రజలు తరలిరావడంతో సినిమా టాకిస్ వద్ద సందడి నెలకొంది.

కేసీఆర్‌కు ఉన్న క్రేజ్ ఎవరికీలేదు : ఎమ్మెల్యే పల్లా

తెలంగాణ ఉద్యమ అధినేతగా, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, నాడు ఎమ్మెల్యే పని చేసిన ప్పటి నుంచి నేడు ప్రతిపక్ష నేతగా ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ప్రజల్లో ఉన్న క్రేజ్ ఎవరికీ లేదని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ అనే వ్యక్తి ఓ సాదాసీదా మనిషి కాదని, ఆయన ఓ చరిత్రకారుడని, కారణజన్ముడన్నారు. సినీ నటీనటులతో పాటు నిర్మాత, దర్శకులు ఎ